క్లుప్తంగా

పౌష్టికాహారం పంపిణీపై విచారణ



విచారిస్తున్న సీడీపీఓ కామాక్షి

మెళియాపుట్టి: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారంపై పలువురు దుష్ప్రచారం చేయడం సరికాదని సీడీపీఓ సి.హెచ్.కామాక్షి అన్నారు. ఇటీవల మండలంలోని ముక్తాపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ప్లాస్టిక్ బియ్యం వండి పిల్లలు, బాలింతలకు ఇస్తున్నారనే దుష్ప్రచారం ఆమె దృష్టికి రావడంతో మంగళవారం ఆ కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడ అందిస్తున్న బియ్యం పోర్టిఫైడ్‌వి (అత్యంత పోషక విలువలు కలిగి, బలవర్ధకమైన) అందిస్తున్నట్లు గుర్తించారు. ఇది చాలా శక్తిని ఇస్తుండటంతో ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. అక్కడి ప్రజలను దీనిపై విచారించారు. ఈ బియ్యం వల్ల ఎటువంటి ఇబ్బందులు కలగడం లేదన్నారు. ఏసీడీపీఓ హైమావతి సూపర్ వైజర్ సునీత ఉన్నారు.

వలంటీర్లకు నియామక పత్రాల అందజేత



నియామక పత్రాలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

ఎల్.ఎన్.పేట: మండలంలోని పలు గ్రామాల్లో ఖాళీగా ఉన్న గ్రామ వలంటీర్ పోస్టులకు ఎంపికైన వలంటీర్లకు మంగళవారం నియామకపత్రాలను మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు, జెడ్పీటీసీ కిలారి త్రినాథులు అందజేశారు. మండలంలోని కరకవలస, పెద్దకొల్లివలస, యంబరాం, రావిచెంద్రి గ్రామ సచివాలయాల పరిధితో నియమించిన వలంటీర్లకు నియామకపత్రాలు పంపిణీ చేశారు. ఎంపీడీఓ ఆర్.కాశీప్రసాద్, సూపరింటెండెంట్ వసంత కుమార్ ఉన్నారు.

కులధ్రువీకరణ పత్రం మంజూరుపై ఆరా



విచారణ చేపడుతున్న టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్

మెళియాపుట్టి: మండలంలోని శేఖరాపురం గ్రామానికి చెందిన గౌతమ్ చరణ్ ప్రధాన్ అనే వ్యక్తి వైద్య చదువుల నిమిత్తం బెంతు ఒరియా కుల ధ్రువీకరణపత్రం అవసరం కావడంతో అధికారులు నిరాకరించారని కోర్టును ఆశ్రయించారు. దీంతో టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి సోమవారం గ్రామాన్ని సందర్శించారు. గౌతమ్ చరణ్ ప్రధాన్ తండ్రి దామోదర ప్రధాన్ వద్ద వివరాలు సేకరించారు. గ్రామ ప్రజలతో మాట్లాడుతూ బెంతు ఒరియా అనేకులం ఉందా? అనే కోణంలో ఆరా తీశారు. వారి సంప్రదాయాలు, వారి ఆధ్యాత్మికతలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఇదివరకు ఇటువంటి ధ్రువీకరణ పత్రాన్ని మంజూరు చేశారా అని అడిగారు. గతంలో ఉద్యోగాలు చేసి రిటైర్డ్ అయిన వారి ధ్రువపత్రాలను పరిశీలించారు. నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామని తెలిపారు. తహసీల్దార్ సరోజిని, ఆర్ఐ వైకుంఠరావు, సర్పంచ్ గణపతి ప్రధాన్ ఉన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు



రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కుమార్ రాజా

సారవకోట: జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కుమార్ రాజా అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మహాత్మాగాంధీ స్మారక శాఖ గ్రంథాలయాన్ని వార్షిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలకు ఇప్పటికే పోటీ పరీక్షల కోసం పుస్తకాలు పంపిణీ చేశామన్నారు. అన్ని వర్గాల వారికి అవసరమైన పుస్తకాలు అందజేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. లైబ్రేరియన్ సాయమ్మ ఉన్నారు.

పాలవలస సచివాలయం పరిశీలన

సరుబుజ్జిలి: సచివాలయం సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేస్తే మంచి పేరుసాధించవచ్చునని ఎంపీడీఓ పీవీ మురళీమోహన్‌కుమార్ తెలిపారు. మండలంలోని పాలవలస గ్రామ సచివాలయాన్ని మంగళవారం సందర్శించి రికార్డులు తనిఖీచేశారు. ఉద్యోగుల ఫేషియల్ యాప్ గురించి వివరించారు.



కొత్తూరు: సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి, ఎమ్మెల్సీ సూర్యనారాయణ రాజు



పోలాకి: ఉరజాంలో సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

అర్హతే ప్రామాణికం



బూర్జ: సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి
- గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి విశేష స్పందన

బూర్జ: అన్ని వర్గాల ప్రజల ముఖాల్లో చిరు నవ్వులు చూడటమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. బూర్జ మండల కేంద్రంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఆర్టీసీ సేవలను పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరారు. ఆర్టీసీ సిబ్బందితో స్పీకర్ మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు పట్ల ప్రజల్లో మరింత అవగాహన కలిగించడమే గడపగపడకు ముఖ్య ఉద్దేశమన్నారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగన్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, మండల ప్రత్యేక ఆహ్వానితులు కర్నేన నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు ఖండాపు గోవిందరావు, స్థానిక సర్పంచ్ ఎ.అనురాధ, వైస్ఎంపీపీలు కరణం కృష్ణమూర్తినాయుడు, బుడుమూరు సూర్యారావు, డీసీఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాంనాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు బగాది నారాయణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి ఇసాయి వెంకట్రావు, వైస్ సర్పంచ్ తొత్తడి కృష్ణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అందరివాడు సీఎం జగన్

పోలాకి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందరివాడని నిరూపించుకున్నారని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మంగళవారం పోలాకి మండలం ఉరజాం గ్రామంలో స్థానిక సర్పంచ్ కణితి సత్తిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో ప్రధాన సమస్యగా ఉన్న రహదారిని తన హయాంలోనే పూర్తిచేసి మళ్లీ ఎన్నికల ప్రచారానికి వస్తానని హామీ ఇచ్చారు. విమర్శలు చేస్తున్న వ్యక్తులు అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారని ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియ, పార్టీనాయకులు, సచివాలయ సిబ్బందితో కలసి ఉరజాం కాలనీలో ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల వివరాలతో ఉన్న కరపత్రాలను అందజేశారు. గ్రామంలో నిర్వహించిన మండల స్థాయి పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. లబ్ధిదారులతో కలిసి సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, మండల పరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగినాయుడు, మాజీ డీసీసీబీ చైర్మన్ డోల జగన్, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు కణితి కృష్ణారావు, మాజీ ఎంపీపీ దుంపల భాస్కరరావు, ఎంపీడీఓ ఈశ్వరరావు, తహసీల్దార్ శ్రీరాములు, పార్టీ నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కొత్తూరు: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే రెడ్డి శాంతి, పాతపట్నం నియోజకవర్గం పరిశీలకులు, ఎమ్మెల్సీ పీవీవీ సూర్యనారాయణ రాజు అన్నారు. మండలంలోని కురిగాం గ్రామంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించాలని గ్రామ సచివాలయ ఉద్యోగులకు ఆదేశించారు. గ్రామ సచివాలయాల ఏర్పాటుతో దళారీ వ్యవస్థ లేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ మొత్తం రూ.2,750లకు పెంచిన విషయాన్ని గుర్తుచేశారు. రానున్న ఎన్నికల్లో జగనన్నను సీఎంగా చేయాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు సారిపల్లి ప్రసాదరావు, సర్పంచ్ సేపాన అశోక్ కుమార్, జెడ్పీటీసీ కామక భాగ్యవతి, పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యుడు ఎల్.తిరుపతిరావు, పార్టీ నాయకులు బూర్లె శ్రీనివాసరావు, కామక త్రినాథరావు, పంకజదాస్, రాజులు నాయుడు, రామారావునాయుడు, వై.గోవిందరావు ఎంపీడీఓ ఎం.పావని, జేఈ గణపతి, ఏపీఎం త్రినాథమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ విద్య



ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని పెద్దసీది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు మంగళవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు.

పేద పిల్లల విద్యాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతను ప్రభుత్వం అందిస్తుందన్నారు. సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఎంఈఓ సీహెచ్ మణికుమార్, హెచ్ఎం రామమూర్తి, సీహెచ్ఓ ఐ.నారాయణరావు, వైస్ ఎంపీపీలు ప్రదీప్, జి.శోభారాణి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎం.తాతయ్య, ఎంపీటీసీ పి.విజయ, విద్యా కమిటీ చైర్మన్ మోహన్, నాయకులు శాంతరావు, మధుసూదనరావు, రవి, కృష్ణారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు

నరసన్నపేట: ప్రభుత్వ స్థలాల ఆక్రమణ చట్టరీత్యా నేరమని తహసీల్దార్ ఎ. సింహాచలం అన్నారు. స్థానిక మసీదు వెనుక పాలకర్ర చెరువు గట్టును ఆక్రమించి కొందరు వ్యాపారులకు అనుకూలంగా రోడ్డు నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తున్న తీరుపై వచ్చిన ఫిర్యాదు మేరకు తహసీల్దార్‌తో పాటు డీటీ హేమసుందర్, ఆర్ఐ అన్వేష్, వీఆర్వోలు మంగళవారం వెళ్లి ఆక్రమణలను అడ్డుకున్నారు. రోడ్డు నిర్మాణాన్ని పరిశీలించారు. అనంతరం రికార్డుల ప్రకారం కొలతలు వేసి హద్దులు పెట్టారు. రోడ్డుపై ఎటువంటి రాకపోకలు జరగకుండా ట్రెంచ్‌లు తవ్వారు. అనంతరం సత్యవరం కూడలి వద్ద కూడా జగన్నాథపురం గ్రామానికి చెందిన కొందరు జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ప్రభుత్వ స్థలంలో గ్రావెల్ వేయడాన్ని గుర్తించి వారికి నోటీసులు జారీ చేయాలని తహసీల్దార్ ఆదేశించారు. డంపింగ్‌యార్డుకు వెళ్లే మార్గంలో ఉన్న వంశధార కాలువను కప్పేయడాన్ని గుర్తించి వారిపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.



పాలకర్ర చెరువు గట్టుపై వేసిన రోడ్డును పరిశీలిస్తున్న తహసీల్దార్, సిబ్బంది

అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యం

పొందూరు: అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ కిల్లి ఉషారాణి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మంగళవారం మండల పరిషత్ బడ్జెట్ సమావేశం నిర్వహించారు. మండల పరిషత్ ప్రవేశపెట్టిన 2023-24 అంచనా బడ్జెట్‌ను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఎంపీడీఓ సీపాన హరిహరరావు బడ్జెట్ వివరాలను చదివివినిపించారు. 2023-24 ఏడాదికి గాను అంచనా బడ్జెట్‌గా రూ.20 కోట్ల 13 లక్షల 64 వేల 600గా తెలిపారు. 2022-23 ఏడాదికి గాను బడ్జెట్‌లో ఆదాయం రూ.19 కోట్ల 15 లక్షల 14 వేల 100 కాగా మిగులు బడ్జెట్ రూ. 5 లక్షల 60 వేల 200గా చూపించారు. జెడ్పీటీసీ లోలుగు కాంతారావు, వైస్ ఎంపీపీలు కాకర్ల చల్లమాంబ, వందాన శ్రీదేవి, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు. టీడీపీ ఎంపీటీసీలు గైర్హాజరయ్యారు.



మాట్లాడుతున్న ఎంపీపీ కిల్లి ఉషారాణి

మహిళా విద్యా ప్రదాత పూలే



నరసన్నపేట: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ పి.లత, తదితరులు

మహిళలూ చదువుకోవచ్చని, వారికీ విద్య అవసరమని మొదటిసారి చాటి చెప్పిన సావిత్రీ బాయి పూలే నేటి తరం మహిళా ఉపాధ్యాయులకు ఆదర్శమని పలువురు వక్తలు అన్నారు. పూలే జయంతిని ఆమదాలవలస, నరసన్నపేట, పాతపట్నం నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో మంగళవారం నిర్వహించారు. పూలే చిత్రపటాలకు నివాళులర్పించారు. పూలే జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు.

– సాక్షి నెట్‌వర్క్



ఎల్.ఎన్.పేట: పూశాం పాఠశాలలో టీచర్‌ను సన్మానిస్తున్న హెచ్ఎం సురవరపు జయరాం



కొత్తూరు: సోమరాజపురం పాఠశాలలో ఉపాధ్యాయురాలిని సత్కరిస్తున్న దృశ్యం



పాతపట్నం: సీతారాంపల్లిలో ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ఎంఈఓ సి.హెచ్.మణికుమార్



హిరమండలం: కిట్టలపాడు పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



ఆమదాలవలస: ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులను సత్కరిస్తున్న రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ జె.కె.వెంకటేశ్వరరావు, తదితరులు

ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేత



నారాయణమ్మకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్

కొత్తూరు: మండలంలోని ఆకులతంపర గ్రామానికి చెందిన పైల నారాయణమ్మ ప్రమాదంలో గాయపడి రాగోలు జెమ్స్ ఆస్పత్రిలో వైద్యం పొందుతుంది. గ్రామ వలంటీర్ చల్ల గౌతమి 60 కిలో మీటర్లు దూరంలో ఆస్పత్రికి మంగళవారం వెళ్లి వృద్ధాప్య పింఛన్ రూ.2,750 అందజేశారు. వెల్ఫేర్ అసిస్టెంట్ బాలసుబ్రహ్మణ్యం ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సరుబుజ్జిలి: స్థానిక సబ్‌స్టేషన్‌లో ట్రాన్స్‌ఫార్మర్ అప్‌గ్రేడ్ చేయనున్నందున బుధవారం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మండలంలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరానిలుపుదల చేయనున్నారు. ఈ మేరకు ట్రాన్స్‌కో ఈఈ ఎస్.బయ్యన్నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.

గంగువాడ సబ్ స్టేషన్ పరిధిలో..

పాతపట్నం: మండలంలోని గంగువాడ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో బుధవారం మధ్యాహ్నం విద్యుత్ సరఫరాను నిలిపేయనున్నట్లు టెక్కలి డివిజన్ ఈఈ ఎ.రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్లను మరమ్మతులు చేయడం వల్ల మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు గంగువాడ, తెంబూరు, మద్దుమర్రి, పెద్దలక్ష్మీపురం, పెద్దసరియాపల్లి, వెంకటాపురం, హరిద్వారం తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని అన్నారు.

సంక్షిప్తంగా..

సామాజిక తనిఖీ నివేదికలపై దర్యాప్తు



ఉపాధి సిబ్బందితో సమీక్షిస్తున్న విజిలెన్స్ అధికారి లవరాజు

హిరమండలం: ఉపాధి పథకంలో ప్రతీ ఏడాది నిర్వహిస్తున్న సామాజిక తనిఖీల నివేదికలు, అందులో ఉన్న అంశాలపై ప్రత్యేక దర్యాప్తు నిర్వహిస్తున్నామని జిల్లా విజిలెన్స్ అధికారి బి.లవరాజు అన్నారు. మంగళవారం స్థానిక ఉపాధి కార్యాలయంలో మొదటి నుంచి 15వ విడత సామాజిక తనిఖీల్లో సిబ్బంది గుర్తించిన అంశాలు, వాటిలో ఉన్న లోపాలు, అపరాధ రుసుం రికవరీ చేసేందుకు ప్రభుత్వం ఆదేశాల మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఇచ్చిన నోటీసులపై చాలామంది సమాధానం చెప్పడంలో నిర్లక్ష్యం వహించారని, మరోసారి వారికి నోటీసులు జారీచేస్తున్నట్లు తెలిపారు. దీనిపై కూడా స్పందించకపోతే ఆర్ఆర్ యాక్ట్ ప్రయోగించడం జరుగుతుందన్నారు. డిప్యూటీ విజిలెన్స్ అధికారి సురేష్, ఎంపీడీఓ బి.శైలజ, ఏపీఓ ఎ.శ్రీనివాసరావు, జేఈ రవి, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

బ్లడ్ గ్రూప్ తెలుసుకోవడంతో ప్రయోజనం

కొత్తూరు: బ్లడ్ గ్రూప్‌ను తెలుసుకోవడం ద్వారా తనకు తాను రక్షించుకోవడంతోపాటు ఇతరులకు రక్తదానం చేయవచ్చని స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ రవికుమార్ అన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో కొత్తూరులోని శ్రీవేంకటేశ్వర డిగ్రీ కాలేజీ, ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మంగళవారం విద్యార్థులకు బ్లడ్ గ్రూపులను ఉచితంగా నిర్ధారించారు. ఇండియన్ రెడ్ క్రాస్ మండల కోఆర్డినేటర్ పొగిరి రవి ఆధ్వర్యంలో 250 మంది విద్యార్థులకు బ్లడ్ గ్రూప్ కార్డులు పంపిణీ చేశారు. రెడ్‌క్రాస్ సిబ్బంది, అధ్యాపకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు గిరిజన గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం

హిరమండం: మండలంలోని మర్రిగూడ, పెద్దగూడ పంచాయతీల పరిధిలో ఉన్న గిరిజన గ్రామాల్లో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల వైఎస్సార్‌సీపీ సీనియర్ నేయకులు మీసాల వెంకటరామకృష్ణ మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి పాల్గొంటారన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



ధ్రువపత్రం అందజేస్తున్న మెడికల్ అధికారి శ్రీకాంత్

జలుమూరు: యోగతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని జలుమూరు మెడికల్ అధికారి తాడేల శ్రీకాంత్ అన్నారు. మంగళవారం ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా జలుమూరు పీహెచ్‌సీ ఆవరణలో పెద్దదూగాం మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ కె.తిరుమల వెంకట సాయికి ధ్రువపత్రం అందజేసి మాట్లాడారు. యోగాతో అన్ని రోగాలు నయం అవుతాయన్నారు. డిప్యూటీ మెడికల్ అధికారి వాన సురేష్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ అధికారి పద్మావతి పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

సారవకోట: మండల కేంద్రంలోని మహాత్మాగాంధీ స్మారక శాఖాగ్రంథాలయానికి స్థానిక ఎంఈఓ ఎంవీ రమణ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందించారు. పలువురు నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధం కావడంతో వారికి ఉపయోగపడే పుస్తకాలను లైబ్రేరియన్ సాయమ్మకు మంగళవారం అందజేశారు.

ఆనందం రెట్టింపు

పింఛన్ల పంపిణీ వారోత్సవాలను ఆమదాలవలస, నరసన్నపేట, పాతపట్నం నియోజకవర్గాల్లో మంగళవారం నిర్వహించారు. ప్రభుత్వం ఈ నెల నుంచి పెంచిన పింఛన్ మొత్తం రూ.2750తోపాటు మిగిలిన పింఛన్లను ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయం సిబ్బంది లబ్ధిదారులకు అందజేశారు. పలుచోట్ల సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రటాలకు క్షీరాభిషేకం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



కొత్తూరు: కర్లెమ్మలో పింఛన్లను పంపిణీ చేస్తున్న జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యుడు తిరుపతిరావు



నరసన్నపేట: మండల పరిషత్ కార్యాలయం వద్ద వృద్ధురాలికి పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, ప్రజాప్రతినిధులు



పాతపట్నం: వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద లబ్ధిదారులతో కలిసి సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి, ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు



జలుమూరు: చల్లవానిపేట సచివాలయంలో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎంపీపీ వాన గోపి



ఎల్.ఎన్.పేట: పూశాంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న వైస్ ఎంపీపీ శివ్వాల ఇందమ్మ



బూర్జ: తోటవాడలో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మాజీ ఏఎంసీ చైర్మన్ గుమ్మడి రాంబాబు, పింఛన్‌దారులు